ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

ధర్నా నిర్వహిస్తున్న డీటీఎఫ్ నాయకులు

జనగామ, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో జిల్లా విద్యాశాఖ అధికారుల వైఖరిని నిరసిస్తూ శనివారం డీటీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ గుర్తింపు లేకున్నా స్పెషల్ సీఎల్‌లు వాడుకుంటున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులపై చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేశారు. సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించని జిల్లా విద్యా శాఖాధికారిపై చర్యలు తీసుకోవాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇప్ప రామిరెడ్డి, వీ దివాకర్ రెడ్డి కోరారు. వెంకిర్యాల స్కూల్‌లో హెచ్‌ఎంగా రిటైరైన బీ చొక్కయ్యకు ఐదు నెలలుగా పెన్షన్ ప్రతిపాదనలు పంపించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. ఎలాంటి ఉత్తర్వులు లేకుండా కీర్తి శ్రీధర్ అనే ఉపాధ్యాయుడు డిప్యూటేషన్‌తో డీఈవో కార్యాలయంలో కొనసాగడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు షరీఫ్, యాదయ్య, చొక్కయ్య, దూడయ్య, శ్రీనివాసాచారి, నాగేందర్, ఆంజనేయులు, శివరాం, శ్రీనివాసులు, అరుణోదయ కుమారి, రాములు, శంకరయ్య, కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్, సూర్య ప్రకాశ్, సురేశ్‌బాబు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి : డీఈవో

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రమేశ్

జనగామ రూరల్, మార్చి 1 : ఉపాధ్యాయులు అంకితభావంతో పాటు నిబద్ధతతో విధులు నిర్వర్తించి పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రమేశ్ అన్నారు. శనివారం మండలంలోని గానుగుపహాడ్‌లో మండల విద్యాధికారి, పాఠశాల హెచ్‌ఎం వంగాల రాజేందర్ ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు. రమేశ్ మాట్లాడుతూ రాజేందర్ క్రమశిక్షణ గల ఉపాధ్యాయుడని తెలిపారు. టెన్త్‌లో వంద శాతం ఫలితాలు తెచ్చి జిల్లాను నంబర్ వన్‌గా నిలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉప్పుగల్లు సంపత్‌కుమార్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శ్రీనివాస్, చంద్రబాను, రవికుమార్, మహిపాల్ రెడ్డి, ఆంకుశావలి, రామిరెడ్డి, భగవన్ రెడ్డి, రమేశ్, ఎంఈవో ఐలయ్య, ప్రధానోపాధ్యాయులు శంకర్ రెడ్డి, రఘూజీ, చలపతిరెడ్డి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, లింగారెడ్డి, నీలిమ, శ్యాంసుందర్, సత్తయ్య, శారద, శ్రీవేని, నర్సయ్య, నాగార్జున రెడ్డి, బాలు, లీల, రజనీ, నీల పాల్గొన్నారు.

కర్ణాలకుంట ఆక్రమణదారుపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చిల్పూరు, మార్చి 1 : మండలంలోని రాజవరం శివారులోని సాగరం చెరువు (కర్ణాలకుంటను) కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. శనివారం ముదిరాజ్ సొసైటీ అధ్యక్షుడు నారబోయిన కనకరాజు నేతృత్వంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ సాగరం చెరువు (కర్ణాలకుంట) విస్తీర్ణం 36 ఎకరాలుందన్నారు. చేపలపెంపకందారులు కొన్నేళ్లుగా చేపలు పెంచుతూ సర్కారుకు పన్ను చెల్లిస్తున్నారని తెలిపారు. మూడేళ్ల క్రితం తీగల తండాకు చెందిన తీగల మహేందర్ కర్ణాలకుంటలో ఎకరాల భూమిని స్వాధీనం చేసుకొని పామాయిల్ తోట సాగు చేస్తున్నాడని ఆరోపించారు. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారబోయిన కనకరాజు, ఈర్ల కనకరాజు, నాయిని సదానందం, నారబోయిన సారయ్య, ఈర్ల బుచ్చ వెంకులు, నారబోయిన రవి, ఈర్ల రాజు, ఈర్ల రాజేందర్, ఈర్ల కనకరాజు పాల్గొన్నారు.

దివ్యాంగులకు యూడీఐడీ కార్డులు

- ఇక సదరం సర్టిఫికెట్ల జారీకి స్వస్తి
- కలెక్టర్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : సదరం సర్టిఫికెట్ విధానానికి మార్చి 1 నుంచి స్వస్తి పలికి ప్రతి దివ్యాంగుడికి నూతన యూడీఐడీ నంబర్‌తో కార్డులు జారీ చేయనున్నట్లు సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుంచి సదరం సర్టిఫికెట్ల జారీ, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా మాట్లాడారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ మాట్లాడుతూ దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్‌కు బదులు యూనిక్ డిసేబులిటీ ఐడీ జారీ చేయాల్సి ఉంటుందన్నారు. సదరం సర్టిఫికెట్ నుంచి ఈ కార్డు జారీని బదిలీ చేసేందుకు ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలన్నారు. దివ్యాంగులకు యూడీఐడీ నంబర్‌ను కేటాయించడం ద్వారా కార్డులు దివ్యాంగులకు ఇతర రాష్ట్రాల్లో కూడా ఉపయోగపడతాయన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ల డీపీఆర్‌లను తయారు చేయాలని, దివ్యాంగులకు వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్‌ను యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. యూడీఐడీ కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా నేరుగా దివ్యాంగుల ఇంటి చిరునామాకు అందుతుందని తెలిపారు. అంధులకు విజన్, కుష్టు వ్యాధిగ్రస్తులు, వినికిడి సమస్య ఉన్న వారు, అంగవైకల్యం, మానసిక వైకల్యం ఉన్న వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూడీఐడీ కార్డులు జారీ చేయాల్సి ఉంటుందన్నారు. నూతనంగా ఈ కార్డుల కోసం మీ-సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, సదరం సర్టిఫికెట్ ఉన్నవారికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ద్వారా యూడీఐడీ కేటాయిస్తారని తెలిపారు. 28 ఫిబ్రవరి 2025 వరకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్లతో పెన్షన్, ఇతర సదుపాయాలను తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏదైనా సౌకర్యం పొందాలంటే దివ్యాంగులకు యూడీఐడీ కార్డు తప్పనిసరన్నారు. మార్చి ఒకటి నుంచి దివ్యాంగులకు ఈ కార్డులు జారీ చేస్తారని వెల్లడించారు. జిల్లాలో ఉన్న మీ-సేవ కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, వీఓఏలకు, సీసీలకు, ఎంపీడీవోలకు, ఏడీఎంలకు యూడీఐడీ దరఖాస్తుల నమోదుపై శిక్షణ అందించాలన్నారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ తో సమన్వయం చేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించి, నూతనంగా సదుపాయాలపై ప్రతిపాదనలు అందజేయాలని కలెక్టర్లకు సూచించారు. నూతనంగా యూడీఐడీ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత కార్డు కేటాయించాలన్నారు. ప్రధానమంత్రి కుసుం పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలను గుర్తించాలని, అక్కడ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసేలా డీపీఆర్‌లను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో వసంత, డీడబ్ల్యూవో ఫ్లోరెన్స్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్‌రావు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలి

జనగామ, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : ఈనెల 5 నుంచి జరిగే ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇంటర్ పరీక్షల నిర్వహణపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్‌కుమార్, డీసీపీ రాజ మహేంద్రనాయక్‌తో కలిసి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 5 నుంచి 25వ తేదీ వరకు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు జరిగే ఇంటర్ పరీక్షలకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం మొత్తం 17 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 4251 మంది, రెండో సంవత్సరంలో 4694 మందితో మొత్తం 8945 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించాలని, పోలీస్ బందోబస్తుతో పాటు సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు. మాల్ ప్రాక్టీస్‌కు ఎక్కడా అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాలను జాగ్రత్తగా కేంద్రాలక తరలించాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం తహసీల్దార్లు పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ యువజన నాయకుడు

కేటీఆర్‌తో కోటియాదవ్

చిల్పూరు, మార్చి 1 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన యువజన నాయకుడు జక్కుల కోటి యాదవ్ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కలిశారు. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ నేతృత్వంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆయన కేటీఆర్‌కు వివరించారు.

తిమ్మంపేట పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు

పల్లగుట్ట పాఠశాలలో విద్యార్థులు

అలింపూర్‌లో విద్యార్థులతో ఉపాధ్యాయులు

ప్రభుత్వ పాఠశాలల్లో స్వయం పాలన

ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన విద్యార్థులు

జఫర్‌గఢ్, మార్చి 1: మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. పాఠాలు బోధించి ప్రతిభ చాటారు. అనంతరం జరిగిన సమావేశంలో హెచ్‌ఎం దామెర శారోన్ మాట్లాడుతూ విద్యా కాలెండర్ ను అనుసరించి పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించామన్నారు. విద్యార్థులకు విద్యా వ్యవస్థ, సమాజంపై అవగాహన కలిగించేందుకు స్వయం పాలనా దినోత్సవం ఏర్పాటు చేశామని తెలిపారు. ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్‌ఎం ఇంద్రసేనారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట, మార్చి 1: మండలంలోని ఆలింపూర్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ బోధన అందించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణతార బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సమ్మ, మంగ, ఉమ, కోటిశ్వరి, బాలకి షన్ పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు : మండంలోని పల్లగుట్ట జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా ముడికె అరవింద్, హెచ్‌ఎంగా గొడుగు కార్తీక్, ఉపాధ్యాయులుగా హనీ, శ్రీవల్లి, హస్మిత, రోహిత్, అజయ్, ఉత్తేజ్, విగ్నేష్, కిరణ్ కుమార్, పీఈటీలుగా సాయి చరణ్, రోహిత్, అటెండర్లుగా రాకేశ్, అరవింద్ వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు కేతిడి నరసింహారెడ్డి మాట్లాడుతూ స్వయంపాలనపై విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు.

కుర్చపల్లి, సీతారాంపురంలో ఎండిన పొలాలను పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

సాగునీరందించి పంటలను కాపాడాలి

రఘునాథపల్లి, మార్చి 1: దేవాదుల రిజర్వాయర్ల నుంచి చెరువులకు గోదావరి జలాలు విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని కుర్చపల్లి, మాదారం గ్రామాల్లో ఎండిన పొలాలను సీపీఎం కార్యకర్తలతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ మండలంలోని చెరువులను గోదావరి జలాలతో నింపాల్సి ఉన్నా నీటిపారుదల శాఖఅధికారుల్లో సమన్వయ లోపంతో జాప్యం చేశారని మండిపడ్డారు. వరి పొట్ట కొచ్చే దశలో ఉండగా నీరు లేక ఎండిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల కమిటీ సభ్యులు కాసాని పుల్లయ్య, కాసాని రాములు, గోపగోని వెంకటేశ్వర్లు, కాసాని రవికుమార్, సోమ్ములు, శివ యాక లక్ష్మి, వైష్ణవి పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : నవాబుపేట, స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేసి పంటలకు కాపాడాలని ప్రజాప్రతినిధులను, అధికారులను సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎండుతున్న వరి పొలాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేశ్ మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి బోర్ల నుంచి నీరు రావడం లేదన్నారు. దీనికి కారణం దేవాదుల నీటితో చెరువులను నింపకపోవడమేనన్నారు. ఎండిన పంటల్లో ఎకరాకు రూ. 50 వేలు నష్ట పరిహారం చెల్లించాలని రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డిరాజుల నారాయణ, కున్సోత్ మాలు, చింత మైసయ్య, నంగునూరు సారయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

21న జనగామలో ఆగనున్న భారత్ గౌరవ స్పెషల్ టూరిస్టు రైలు

మాట్లాడుతున్న కిశోర్ సత్య

జనగామ, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : ఈనెల 21న జనగామ రైల్వేస్టేషన్ మీదుగా వెళ్తే భారత్ గౌరవ స్పెషల్ టూరిస్ట్ రైలు ఇక్కడ ఆగనుందని సౌత్ సెంట్రల్ జోన్ టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ కిశోర్ సత్య తెలిపారు. శనివారం ఆయ నొక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 21న అరుణాచలం, రామేశ్వరం, మధురై, శ్రీరంగం వైపు వెళ్లే భారత్ గౌరవ్ స్పెషల్ టూరిస్ట్ ట్రైన్ మధ్యాహ్నం 12 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. సికింద్రాబాద్, భువనగిరి, జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం మీదుగా విజయవాడ చేరుకుంటుందని తెలిపారు. స్లీపర్, థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ ఉంటాయని, ప్యాకేజీ ప్రారంభ ధర రూ.14, 250 ఉంటుందని తెలిపారు. పెద్దలకు స్లీపర్ రూ.14,250, థర్డ్ ఏసీ రూ.21,880, సెకండ్ ఏసీ రూ. 28,440 ఉంటుందన్నారు. అరుణాచలం, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం (అనంతపద్మనాభ స్వామి), శ్రీరంగం, తంజావూర్, మొదలైన ప్రదేశాలను సందర్శిస్తుందని, దీనిని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

మూడు దశాబ్దాల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ

స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తిలో నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్/రఘునాథపల్లి/తరిగొప్పుల/ జఫర్‌గఢ్/ పాలకుర్తి మార్చి 1: సామాజిక సమానత్వం కోసం జరిగిన పోరాటంలో తమ విలువైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని డక్కలి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కర్ణకంటి వెంకటేశ్ అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రపు నవీన్ అధ్యక్షతన స్టేషన్‌ఘన్‌పూర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. వెంకటేశ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సారధ్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటం చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంద శ్రీనివాస్, నలిమిల నాగరాజు, తాటికొండ వినయ్, నలిమల ఏలియా, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు గాదె శ్రీధర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏలియా, మండల కార్యదర్శులు స్వామి, కలకోల రాజశేఖర్, చేపూరి బాలస్వామి పాల్గొన్నారు. రఘునాథపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నిర్వహించిన పోరాటంతోనే చట్టం రూపొందిందని పేర్కొన్నారు. నాయకులు దర్శనాల రవి, తాళ్లపల్లి కుమార్, మచ్చ అబ్బయ్య, ఎండీ రఫీ పాల్గొన్నారు. తరిగొప్పుల లో నిర్వహించిన సభలో నాయకులు చింతల జపాల కంతి. చరణ్‌కుమార్, దామెర ప్రభుదాస్, థామస్, సామెల్, విక్రాంత్ పాల్గొన్నారు. జఫర్‌గఢ్‌లో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రడపాక ఆదామ్, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గాదె పాక మహేందర్, రాంబాబు, యాకనాదం, కొమురయ్య, తిమోతి, చంద్రయ్య, సమ్మయ్య, యాకయ్య, పద్మ, కుమార్, కొమురయ్య, వెంకటయ్య, నర్సయ్య పాల్గొన్నారు. పాలకుర్తిలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ నిర్వహించిన పోరాటాన్ని గుర్తు చేశారు. దండు రామచంద్రయ్య, జలగం నరేశ్, గడపురం భాస్కర్, బొంకూరు ఉప్పలయ్య, గాదెపాక భాస్కర్, ఎల్లయ్య, ఎడవెల్లి భరత్, జలగం ప్రశాంత్, పవన్ పాల్గొన్నారు.

అగ్నిమాపక యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలి

అగ్నిమాపక యంత్రాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జనగామ, మార్చి 1 (నమస్తే తెలంగాణ) : అగ్ని ప్రమాదాలను ఎదుర్కొనేందుకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. అగ్నిమాపక యంత్రాలపై పూర్తి స్థాయిలో అవగాహన పొంది వాటి పనితీరును తెలుసుకోవాలని సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో అగ్నిమాపక(ఫైర్) యంత్రాల వినియోగంపై కలెక్టర్ కార్యాలయం సిబ్బందికి శిక్షణ ఇప్పించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ఏకే మన్సూరి, సిబ్బంది పాల్గొన్నారు.

బీరప్ప కల్యాణ వేడుకలకు విరాళం

బచ్చన్నపేట మార్చి 1: మండలంలోని తమ్మడపల్లిలో జరుగనున్న బీరప్ప కల్యాణ మహోత్సవానికి సామాజిక సేవాకార్యకర్త జంగిటి విద్యనాథ్ శనివారం రూ.30 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా గొల్ల కురుమ సంఘం బాధ్యులు మాట్లాడుతూ విద్యానాథ్‌కు బీరప్ప ఆశీస్సులు ఉంటాయని దీవించారు. ఈ కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల కవితా రాజు, కొడవటూర్ దేవస్థాన మాజీ డైరెక్టర్ రాజు, మేకల మల్లేశం, గొరిగే బాలరాజు, మేకల మహేశ్ పాల్గొన్నారు.

మసీదు నిర్మాణానికి విరాళం అందజేత

చిల్పూరు : మండలంలోని శ్రీపతిపల్లిలో పీరీల పండుగ సందర్భంగా మసీదు నిర్మాణం కోసం బీఆర్ఎస్‌కు చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్, చిల్పూరు సోషల్ మీడియా ఇన్‌చార్జి రంగు హరీశ్‌గౌడ్ శనివారం రూ.5 వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో హిమామ్, దిండిగాల రాజయ్య, భాషబోయిన రాజు, గుర్రపు రాజు, దిండిగాలా కిషన్, రొయ్యల రాజు, బర్మ చంద్రలింగం పాల్గొన్నారు.

రేణుకాఎల్లమ్మ ఆలయ చైర్మన్‌గా రమేశ్ గౌడ్

చిల్పూరు, మార్చి 1 : మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ నూతన కమిటీ అధ్యక్షుడిగా గనగోని రమేశ్‌గౌడ్ ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన సమాశానికి మాచర్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఆలయ ఉపాధ్యక్షుడిగా నంగునూరి రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా నారగోని రాజుగౌడ్, కోశాధికారిగా నారగోని శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లుగా ఈరగోని క్రాంతిరణదేవ్‌గౌడ్, భీమగోని శేఖర్‌గౌడ్, గొల్లపల్లి విష్ణుగౌడ్, మాచర్ల సత్యనారాయణగౌడ్, సట్ల సురేశ్‌గౌడ్, చిర్ర మల్లికార్జున్‌గౌడ్, సట్ల భాస్కర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తూడి అంజయ్య

కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన కాంగ్రెస్

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 1 : కార్మికుల సంక్షేమాన్ని రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారు విస్మరించిందని, అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా నేటికీ కార్మిక శాఖకు మంత్రిని ఏర్పాటు చేయలేదని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు అమరాజు బాబు, జిల్లా కార్యదర్శి చింత జోజి హాజరయ్యారు. అంజయ్య మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కార్మికులకు అనేక హామీలిచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు. నిరుపేదలైన అసంఘటిత కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే లక్షలాది మంది కార్మికులతో అసెంబ్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. స్టేషన్ ఘన్‌పూర్ టౌన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కలకోల విజయ్ మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కలకోల విజయ్, ఉపాధ్యక్షులుగా కనకం లక్ష్మణ్, ఎల్ రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా కామల్ల భీమేశ్, కార్యదర్శిగా ముక్కెర రాజు, కలకోల యాకయ్య, గాదెర శంకర్, కోశాధికారిగా బుచ్చల చంద్రశేఖర్, ప్రచార కార్యదర్శులుగా ఎన్ సతీశ్, ఎన్ ప్రభాకర్, ఎన్ రాకేశ్ ఎన్నికయ్యారు.


మధుకర్ కుటుంబానికి సాయం అందిస్తున్న స్నేహితులు

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

జఫర్‌గఢ్, మార్చి 1 : మండలంలోని తమ్మడపల్లి(జీ)కి చెందిన మారపల్లి మధుకర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న 1997-98 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు శనివారం మధుకర్ కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుమార్తె వర్షిత లక్ష్మీ పేర బ్యాంక్‌లో రూ.30 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పత్రాలను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంల